# ఏడే జేనలు యీదేహంబును

ప: ఏడే జేనలు యీదేహంబును యేడా నికమరి యెరగము నేము

చ: నిండును జలధులు నిమిష మాత్రమున నిండియు నిండదు నెఱి మనసు

పండును భువిగల పంట లన్నియును పండదు నాలో బాపపు మనసు

చ: పట్టవచ్చు నల పారేటి పామును పట్టరాదు నాపాయము

అట్టే ఆరును అనలము నీటను యెట్టైన నారదు యీకోపంబు

చ: కానవచ్చు నదె ఘన పాతాళము కానరాదు నాకాలము

శ్రీనగవిహార శ్రీ వేంకటేశ్వర నోనల బుట్టిన నుద్దులు నివిగో

www.teluglyrics.org



Contributed By: Somayajulu Sistla